# నేషనల్ హైవే విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులు....

**అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని భరోసానిచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్**





జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో నేషనల్ హైవే విస్తరణలో కోల్పోతున్న భూములను పరిశీలించి ప్రజలతో మాట్లాడి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్గాం గ్రామం నుండి జాతీయ రహదారి 563 నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు సర్వే చేయడం జరిగింది దీనివలన గ్రామంలో 45కు పైగా ఇండ్లు 100 మందికి పైగా రైతుల భూములు పూలు పై అవకాశం ఉందని గ్రామం పక్కనుండే నేషనల్ హైవే వెళుతున్నందున జగిత్యాల మేడిపల్లి మల్యాల కొండగట్టు వరకు రద్దీ ఉండడం వల్ల అంతర్గాం వద్ద ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని అండర్ పాస్ లు నిర్మించాలని మళ్లీ రీసర్గ చేసి 100 ఫీట్లు ఉంచకుండా చూడాలని ఎక్కువ బొమ్మలు పోకుండా రైతులకు ప్రజలకు తక్కువ నష్టం అయ్యే విధంగా చూడాలని అధికారులను కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

# సొంతగూటికి చేరిన కౌన్సిలర్ గంధం గంగాధర్



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 20వ వార్డుకు చెందిన గంధం గంగాధర్ గత వారం రోజుల క్రితం భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరాను తిరిగి బుధవారం తన సొంత గూటికి బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఆయనకు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం గంధం గంగాధర్ మాట్లాడుతూ కొన్ని ప్రలోభాలకు లొంగి మాయమాటలు చెప్పి తనని బిఆర్ఎస్ పార్టీ నుండి దూరం చేశారని తిరిగి బుధవారం బిఆర్ఎస్ పార్టీలోకి రావడం సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు ఊపిరి ఉన్నంతవరకు ఎమ్మెల్యే సంజయ్ వెంటే నడుస్తానని తండ్రి లాంటి విద్యాసాగర్ రావు తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ ఫహీం పేర్ల సత్యం బద్దీ మురళి బట్టు సునీల్ మొలమూరి రాజమురలి బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు







కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జువాడి కృష్ణారావు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ఆ సీతారామచంద్రస్వామి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలెటి మహిపాల్ రెడ్డి కోరుట్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్పల్లి సత్యం రావు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన శ్రీరామనవమి వేడుకలు...

కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో గల పలు ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలతో పాటు శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలను తిలకించేందుకు కోరుట్ల పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో విచ్చేయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లు తెలిపారు

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి వారిని శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సంజయ్ కి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఆ సీతారామచంద్రస్వామి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అన్నం అనిల్ మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు... ఆరు విధాలు..



జగిత్యాల ఏప్రిల్ 17 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) ఓటున్న ప్రతి పౌరుడూ తెలుసుకోవాల్సిన ఓటు వేసే ఆరు విధానాలను జగిత్యాల పట్టణ న్యాయవాది సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు జాబితాలో నమోదయ్యాక వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు నేరుగా వెళ్లి ఓటేయాలి కొన్ని అసాధారణ సందర్భాలలో నేరుగా ఓటు వేయడం సాధ్యం కాదు అలాంటి వారికి మరో నాలుగు విధాలుగా ఓటేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది అయితే సంబంధిత ఓటరు ఎన్నికల సంఘం విధించిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది

సాధారణ ఓటు: 18 ఏళ్లు నిండిన ఓటుహక్కు కలిగిన ప్రతి పౌరుడు పోలింగ్ కేంద్రాల్లో నేరుగా ఓటు వేయడాన్ని సాధారణ ఓటు అంటారు

పోస్టల్ బ్యాలెట్:

ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు సిబ్బంది పోలింగ్ రోజున తమ స్వస్థలాలకు వెళ్లి ఓటేసే అవకాశముండదు ఇలాంటి వారికి తపాలా బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు

సర్వీస్ ఓటు:

సైనికులు పారామిలిటరీ దళాల్లోని ఉద్యోగులు సిబ్బంది విధుల నిర్వహణలో భాగంగా దూరప్రాంతాల్లో ఉంటారు వీరు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకునేలా సర్వీస్ ఓట్ల విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది

ప్రాక్సీ ఓటు:

అంటే తమకు బదులుగా ఇతరులను పంపి ఓటు వేయడం పోలీసు రక్షణ శాఖల్లోని ఇంటెలిజెన్స్ గూఢచారి సిబ్బంది ఎవరికీ తెలియకుండా విధులు నిర్వహిస్తుంటారు వారు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఈ అవకాశం కల్పించారు

టెండర్ ఓటు:

జాబితాలో పేరుండీ పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లే సరికి తమ ఓటును వేరొకరు వేశారని తెలిశాక ఏమి చేయాలో పాలుపోని పరిస్థితిలో ఉన్న వారికి టెండర్ ఓటు ఇస్తారు అయితే తాను అంతకుముందు ఓటు వేయలేదని ఆ ఓటరు పోలింగ్ సిబ్బంది వద్ద నిరూపించుకోగలగాలి వృద్ధులకు అంగవైకల్యం వారికి ఇంటి నుంచే ఓటు సౌకర్యం 85 ఏళ్ల వృద్ధులకు 40 శాతం పైగా అంగవైకల్యం గల వారికి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కేంద్ర ఎన్నికల కమిషన్ కల్పించింది ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఈ సౌకర్యం ఉంటుంది

# స్వామి వారిని అమ్మవారిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి సందర్భంగా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ జోగిన్ పల్లి ధర్మారం గ్రామాలలో బుధవారం రాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు పాల్గొని స్వామి వారిని అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణారావుకు స్వాగతం పలికి అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు ఈకార్యక్రమాల్లో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిన్పల్లి సత్యనారాయణ రావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం వెంకటాపూర్ మాజీ సర్పంచ్ తోట లింగారెడ్డి రమేష్ మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుల ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి మ్యాకల నర్సయ్య ధర్మారం ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి సుభాష్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి...

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన సంచార ముస్లింలు**



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) సంచారం ముస్లింల రాష్ట్ర అధ్యక్షులు షేక్ అలీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ఇబ్రహీం ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆయన సగృహం ఇందిరా భవన్లో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి సంచార ముస్లింల సమస్యలు అభివృద్ధి కోసం ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం జరిగిందని పార్టీ పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి తో పాటు వివిధ పార్టీ సీనియర్ నాయకులు దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో సంచారం ముస్లింల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హామీ ఇవ్వడమే కాకుండా బీసీ ఈ లోని నిరుపేదలకు ఏటా ఉపాధి కోసం వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని వెనుకబడిన వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని కులగనన చేసి రిజర్వేషన్ల పెంపు వంటి పలు హామీలను మేనిఫెస్టోలో కూడా పెట్టడం జరిగిందన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని ఇంకా అమలుఅమలు కాకపోవడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డిని కలిసి ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ సంచార ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారు గత కొన్ని ఏళ్లుగా అభివృద్ధి కోరుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తప్పకుండా నెరవేరుస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ఎండి షబ్బీర్ రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ ఇబ్రహీం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ వైస్ ప్రెసిడెంట్ జబ్బార్ జాయింట్ సెక్రటరీ ఫరూక్ సభ్యులు కరీం సలీం అక్బర్ రహీం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గోపాల్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో గల శ్రీరామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడుకులు గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కోడిపెల్లి గోపాల్ రెడ్డి తో పాటు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాజమడుగు వెంకటేశ్వరరావు మల్యాల మారుతి సతీష్ రావు సాయి పలువురు నాయకులు ఆలయ నిర్వాకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు పూలు పండ్లు అందజేత...



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు తలంబ్రాలు పూలు పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు భూష మాధురి సెక్రటరీ వేలుగూరి భాగ్య ట్రెజరర్ జనగాం మధురిమ డిస్టిక్ ఇన్చార్జి నీలి లక్ష్మమే లయన్స్ క్లబ్ జెర్సీ అల్లాడి శోభ వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండిఎన్నికల నామినేషన్ల స్వీకరణ.

**ఈనెల 25 వరకు తుది గడువు.**

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, ఏప్రిల్ 17( వుదయం ప్రతినిధి):సాధారణ లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని నేడు నోటిఫికేషన్ రానున్నందున ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల స్వీకరణ నేటి నుండి ఈ నెల 25 వరకు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు చేపడతారు. కలెక్టరేట్ కు దరఖాస్తుల సమర్పణకు వచ్చే ప్రజలు దీనిని గమనించాలని, పై తేదీలలో సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు మాత్రమే కలెక్టరేట్ కు దరఖాస్తుదారులు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని, మిగతా సమయాల్లో కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శ్రీసీతారామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జువాడి కృష్ణారావుకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జువ్వాడ కృష్ణారావును సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కౌన్సిలర్లు వోర్తాడ్ లక్ష్మీనారాయణ ఏంబేరి నాగభూషణం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు మ్యాకల నర్సయ్య సేనాపతి రాజు నెమూరి భూమయ్య జక్కుల ప్రసాద్ ఎంబేరి సత్యనారాయణ అయిండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమం మోదీతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారు బీజేపీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి)దేశ అభివృద్ధి, భద్రత తో పాటు, ప్రజల సంక్షేమం మోదీతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. బుధవారంజిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డ్ సమీపంలో పార్లమెంట్ ఎన్నికల కోసం నూతన బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ జక్కా రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యావంతుడిగా, యువకుడిగా తనపై నమ్మకం ఉంచి ఎంపీ అభ్యర్థి గా పోటీ చేయించడమే కాకుండా గెలిపించుకునేందుకు మోదీ మొదటి సమావేశం నాగర్ కర్నూల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తన గెలుపుకు కృషి చేస్తే ఐటీ కారిడార్, స్కిల్ డెవలప్మెంట్ తోపాటు ఉపాధి కల్పనకు కృషి చేస్తానని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావడం పక్క అని. వచ్చే ఐదేళ్ళ లో 10 కోట్ల మందికి ఉపాధి అవకాశాలతోపాటు, 3 కోట్ల గృహ రుణాలు జరుగుతాయని అన్నారు. 400 సీట్ల పైన బీజేపీ గెలిస్తే దేశ భద్రతకు మరిన్ని చట్టాలు చేయవచ్చని అన్నారు. నేను బానిస సంకెళ్లను తెంచుకుని బీజేపీ లో చేరితే మరో నాయకుడు మాత్రం ఆ బానిస సంకెళ్లలోకి వెళ్లారని అన్నారు. గడిచిన పదేళ్ల లో యువకులకు ఉపాధి విస్మరించినదుకే బి ఆర్ ఎస్ కు సాగణంపారని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో అభివృద్ధి పనులు జరగాలంటే నరేంద్రమోదీ దృష్టి నాగర్ కర్నూల్ పై పడేలా భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాకు రైల్వే లైన్, పరిశ్రమలు, రహదారులు రావాలంటే పార్లమెంట్లో భరత్ ప్రసాద్ అడుగు పెట్టాలన్నారు. వనపర్తి జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు. భరత్ ప్రసాద్ గెలిస్తే ఈ ప్రాంత సమస్యలు తీరుస్తాడనే నమ్మకం ప్రజలు, యువతలో ఉందని అన్నారు. సమావేశంలో విభావరి అశోక్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు నేడు పార్లమెంట్ పోలింగ్ బూత్ కమిటీల సమ్మేళన సమావేశం: ప్రభావరి అశోక్ రెడ్డిగురువారం పట్టణం లోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బూత్ కమిటీల సమ్మేళన సమావేశం నిర్వహిస్తున్నట్లు విభావరి అశోక్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి బూత్ అధ్యక్షుడు, కన్వీనర్, కో ఆర్డినేటర్ లు హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇంచార్జి అభయ్ పటేల్, ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

# గంధంపల్లి కొత్తపేటలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం...

## -శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిన గంధంపల్లి .కొత్తపేట.

బయ్యారం ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలంలో గంధంపల్లి కొత్తపేటలో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులతో శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. గంధంపల్లి. కొత్తపేట రామాలయ నిర్వాహణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీరాముడు, సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగాజరిగింది.మంగళవాయిద్యాలు,వేదమంత్రోచ్చరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య బుధవారం నవమి తిథి, పునర్వసు నక్షత్రం , మిధున లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలోస్వామివారు మాంగల్య ధారణ



చేశారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు.సీతారాముల కళ్యాణం ఆలయ ఉత్సవ కమిటీ కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది.

# పారదర్శకంగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ**
**పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**
**నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లులి**
**నామినేషన్ స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**





మహబూబాబాద్, ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తిపారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూలి, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ కూడా అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ఉ ండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణపై ప్రతిరోజు నివేదిక లను సమర్పించాలని, ప్రతి రోజూ దాఖలైన నామినేషన్ అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో మాట్లాడుతూ,లి నామినేషన్లు దాఖలు సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థి ప్రతిజ్ఞ రిటర్నింగ్ అధికారి ముందు చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ప్రతిరోజు నమోదు అవుతున్న నామినేషన్లు సెట్ల వారీగా సమాచారం పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు.

నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనం వీడి జనంలోకి రండి

**కాలం చెల్లిన సిద్ధాంతాల కోసం ప్రాణాలు కోల్పోవద్దులి**
**జనజీవన స్రవంతిలో కలవండి మీ కుటుంబ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి**
**లొంగిపోయిన మావోయిస్ట్ ల ఉపాధి మా భాద్యత**
**జిల్లా ఎస్ పి డా. శబరిష్. పి ఐ పి ఎస్**

హైదరాబాద్,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేయుచున్న అజ్ఞాత మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోలీస్ ఎదట లొంగిపోవాలని ములుగు పోలీస్ వారి విజ్ఞప్తి. నిషేధిత సిపిఐ మావోయిస్టు సిద్ధాంతాలు కాలం చెల్లినవని వారి భావజాలం ప్రజల్లో ప్రాముఖ్యం కోల్పోయిందని మావోయిస్టు సిద్ధాంతాలను ప్రజలు నమ్మడం లేదు. కొంతమంది అగ్ర నాయకులు కాలం చెల్లిన సిద్ధాంతాలతో సామాన్య ప్రజల జీవితానికి విఘాతం కల్పిస్తూ ఇన్ఫార్మర్ నేపంతో అమాయకపు ఆదివాసులను చంపుతూ, మందు పాతరాలు పేల్చుతూ, తెలంగాణ మరియు చతిస్గడ్ సరిహద్దుల్లో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. తుపాకీ గొట్టం ద్వారా రాజాధికారం సాదించవచ్చు అనే అపోహ వదిలి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లో%శీ% గిపోయి, జనజీవన స్రవంతిలో కలిసి వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులకు మరియు కుటుంబ సభ్యుల యొక్క బాధ్యత నేరవేర్చే వ్యక్తిగా ఉండాలని, ములుగు జిల్లా పోలీస్ వారు కోరుచున్నారు. ములుగు జిల్లా నుండి అజ్ఞాతంలో సిపిఐ



మావోయిస్టు పార్టీలో పనిచేయుచున్న నాయకులు

మరియు సభ్యులు ములుగు జిల్లా పోలీస్ ఎదుట లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి వారి పేరు మీద ఉన్న నగదు రివార్డును మరియు జీవనోపాధి కోసం వారికి పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ద్వారా కృషిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాము.

సంప్రదించవలసిన నెంబర్లు
ఎస్ పి ములుగు 8712670100
ఓ ఎస్ డి ములుగు 8712670101
ఏ ఎస్ పి ఏటూరునాగారం 8712670104
డి ఎస్ పి ములుగు 8712670103

ఎటువంటి భయాలకు లోను కావద్దు ధైర్యంగా లొంగిపోండి మీ సంరక్షణ – సంక్షేమం మా బాధ్యత. మీ కుటుంబంతో హాయిగా జీవించండి.

డా. శబరిష్. పి ఐ పి
ఎస్సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,
ములుగు జిల్లా

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న తాండ్ర



సత్తుపల్లి ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఉదయం నుండి
సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా తల్లాడ,కల్లూరు, వేంసూరు మండలాల మీదుగా సాయంత్రానికి సత్తుపల్లి రూరల్ మండలం తుంబూరు, కిష్టాపురం, పాకలగూడెం,
తాళ్ళమడ, బేతుపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అనంతరం గంగారం గ్రామం నుండి సత్తుపల్లి టౌన్ వరకు బీజేపీ కార్యకర్తలతో భారీ ర్యాలీగా చేరుకున్నారు. ప్రచారంలో వినోద్ రావు మాట్లాడుతూ సత్తుపల్లి టౌన్ లో కార్నర్ మీటింగులో పాల్గొని ఖమ్మం పార్లమెంట్ లో ఇప్పటివరకు అన్ని పార్టీ లకు అవకాశం ఇచ్చారు. ఈ ఒక్కసారి బీజేపీ కి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని, మన దేశం రామ రాజ్యాంగా ఉండాలంటే మళ్ళీ మూడవసారి నరేంద్రమోది సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ తనని ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు నాగస్వామి, పార్లమెంట్ ఇన్చార్జి నంబూరి రామలింగేశ్వర రావు,
అసెంబ్లీ కన్వీనర్ వీరం రాజు, జిల్లా ప్రధాన కర్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శులునాయుడు రాఘవ, సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, కిసాన్ మోర్చ
జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజక
వర్గంలో పలువురు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన గోపాల్ రెడ్డి

కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడుకు పెల్లి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కోడిపెల్లి గోపాల్ రెడ్డి తో పాటు మల్యాల మారుతి రాచమడుగు వెంకటేశ్వర్ రావు భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన ఖమ్మం జిల్లాకి చెందిన రావూరి సాయి అలేఖ్య

ఖమ్మం ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా చందన రావూరి సాయి అలేఖ్య యూపిఎస్సీ సివిల్స్ పరీక్షల్లో 938 వరకు సాధించి ఐపీఎస్ కా సెలక్ట్ అయిన సాయి అలేఖ్యను పలువురు అభినందించారు. మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బంది కలిసి ఎంతో కష్టపడి ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన సాయి అలేఖ్యను అభినందించారు.

ఈరోజు వెలువడిన యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రావూరి ప్రకాషరావు కుమార్తె రావూరి సాయి అలేఖ్య ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. బోనకల్ మండలం ఎల్ గోవిందపుర%శీ% గ్రామానికి చెందిన రావూరి సాయి అలేఖ్య చిన్నతనం నుండే ఐపీఎస్ కావాలని పట్టుదలతో తల్లిదండ్రుల సహకారంతో కష్టపడి చదివి ఆల్ ఇండియా లెవెల్ లో 938వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు.






కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 1105 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతేడాది మే 28న ప్రిలిమ్స్ నిర్వహించారు. ప్రిలిమినరీ పరీక్షను క్లియర్ చేసిన వారికి సెప్టెంబర్ 15, 16, 17, 23, 24 తేదీల్లో రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్ష నిర్వహించి.. డిసెంబర్ 8న మెయిన్స్ ఫలితాలు విడుదల చేశారు. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 2, ఏప్రిల్ 9 మధ్య వివిధ దశల్లో పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలు ప్రకటించారు.

ఐపీఎస్ గా సెలెక్ట్ అయినా రావూరి సాయి అలేఖ్య కు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పలువురు అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులు ఉచిత తైక్వాండో తరగతులను సద్వినియోగించుకోండి

నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 17(ఎ.ఎం.ఎస్): విద్యార్థులు ఉచిత తైక్వాండో నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేస్ 2లో గల సొసైటీ పార్క్ లో జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి సెలవుల దృష్ట్యా ఉచిత తైక్వాండో శిక్షణ తరగతులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య ప్రారంభించారు.
విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం...

**బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి**
**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**






జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి కళ్యాణ మండపంలో మంగళవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీర్పూర్ మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి లు పాల్గొన్నారు ముందుగా శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బాస్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతం బీర్పూర్ మండలం అని రోలవాగు ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని గేట్ల పని మిగిలి ఉందని తెలిసిందని గేట్ల ఏర్పాటుకు కృషి చేస్తానని మాట ఇస్తున్నానన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు కేసీఆర్ కంటే డబ్బులు పథకాలు ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు ప్రజలు దురాశతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశామని చెప్తున్నారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక జూటా కోర్ అన్నారు ఎడారిగా ఉన్న తెలంగాణను పచ్చగా మార్చిన ఘనత కేసిఆర్ దేనన్నారు పెద్ద ఎత్తున వర్షాలు పడ్డా కానీ నేడు కరువు వచ్చింది కారణం ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని దేవా చేశారు దొంగలను మోసం చేసి గెలిచిన వారికి ఎన్నికల్లో ఓట్లతో సమాధానం చెప్పాలన్నారు ఎంపీ అరవింద్ ప్రజలకు మొహం చూపే పరిస్థితి లేదన్నారు నిధులు తీసుకురాని అసమర్థుడు ధర్మపురి అరవింద్ అని బిజెపి ప్రజల చెవిలో పువ్వు పెడితే కాంగ్రెస్ ప్రజల నెత్తిమీద బస్మాసుర చెయ్యి పెట్టిందని అన్నారు ప్రజలకు న్యాయం చేసే వారికి ఓటు వేయాలని అప్పుడే ప్రజలకు ఆ ప్రాంతానికి లాభం చేకూరుతుందన్నారు గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కెసిఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలను ప్రజల వద్ద ఎండగట్టాలని కార్యకర్తలను కోరారు అనంతరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ నీతి నిజాయితీ గల నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి అని అబద్ధాలు కూడా సిగ్గుపడేలా అరవింద్ మాటలు ఉన్నాయన్నారు పసుపు బోర్డు బాండ్ పేపర్లతో ప్రజలను మోసం చేసిన వ్యక్తి అరవింద్ అన్నారు కులం మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి వంతన్నారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డిని జగిత్యాలలో ఓడించిన ఘనత జగిత్యాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దక్కుతుందన్నారు రాజకీయంలో అరగుండాల రోడ్ల వాగు ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు బీర్పూర్ మండల అభివృద్ధి బి ఆర్ ఎస్ తోనే సాధ్యమవుతుంది అన్నారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం వివరించి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు అబద్దాల హామీల మీద ప్రభుత్వం ఏర్పాటు చేశారని రైతు బంధు దేవుడెరుగు సాగునీలు లేక పొలాలు కూడా ఎండిపోతున్నాయి అన్నారు కాంగ్రెస్ రావడంతోనే కరువు కూడా తెచ్చింది అన్నారు రానున్న రోజుల్లో మరింత కరువు వచ్చే అవకాశం ఉందన్నారు ఉచిత బస్సు మంచి పథకమే కాని ప్రజలకు అందుబాటులో వారి అవసరం దృష్ట్యా ఎన్ని కొత్త బస్సులు మంజూరు చేశారో చెప్పాలన్నారు రద్దీ ప్రకారం బస్సు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు ఇస్తామని పెన్షన్ 4000 ఇస్తామని దొంగ హామీలు ఇచ్చారన్నారు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికి ఏ ఒక్క కళ్యాణ లక్ష్మి చెక్కు కూడా ఇవ్వలేదన్నారు రైతులు మహిళలు విద్యార్థులు ఉద్యోగుల బాగుకోసం కృషి చేసిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనన్నారు భారీ వర్షాలు వరదలకు లిఫ్టులు పాడైతే ఒక్క లిఫ్టుకు 20 లక్షల చొప్పున నిధులు మంజూరు అరగుండాల ప్రాజెక్టు తెగిపోతే రెండు కోట్ల నిధులతో బాగు చేసుకున్నామన్నారు అంబులెన్స్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పల్లె దావఖానాలు మంజూరు చేయడం జరిగిందన్నారు బీర్పూర్ నూతన మండల కేంద్రం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు అంబేద్కర్ అభయహస్తం పేరు మీద 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని 4260 హామీలను అమలు చేసే అవకాశం లేదని జూటా హామీలని అన్నారు ఢిల్లీలో బిఆర్ఎస్ ప్రాతినిధ్యం ఉంటే మన విధులు మన హక్కులు మనకు దక్కుతాయన్నారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రామచంద్ర రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కొలుమూల రమణ మాజీ మండల అధ్యక్షులు ముక్క వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్ మెరుగు రాజేశం సుధాకర్ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దండకారణ్యంలో 29 నక్సల్స్ ను పొట్టన పెట్టుకున్న చేత్తి స్ గడ్ ప్రభుత్వం

**బూటకపు ఎన్కౌంటర్ ను నిలిపివేసి నక్సల్స్ తో చర్చలు ప్రభుత్వం జరుపాలి**
**మల్లేపల్లి ప్రభాకర్ సిపిఐ( యం ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి**




నిజామాబాద్ ఏప్రిల్ 17 : చెత్తీస్ గడ్ రాష్ట్ర %శీ% లోని బీజేపీ ప్రభుత్వం,కేంద్ర బీజేపీ సాయుధ సంహుక్తంగా సాయుధ బలగాలతో ఎన్నికల పేరుతో దండకరణ్యని అనువు అనువు ఆడువులను జల్లాడ పడుతూ అడవులనే కేంద్ర సాయుధ బలగాలు తిష్ఠ వేసి నక్సలైట్స్ యెరివేతే లక్ష్యంగా పనిచేస్తూ ఈ రెండు నెలల కాలంలోనే 42 మంది అమాయక ఆదివాసీ ప్రజలను పొట్టన పెట్టుకున్నారని సిపిఐ( యం ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ విమర్శించారు. దండకారణ్యంలో ఉన్న అపారమైన , ముడిసరుకు,నిది నిక్షేపాలు, రంగురాలు,మైనింగ్ లను దోపిడీ చేసుకునేందుకే , అదానీ,అంబానీ,టాటా ,బిర్లా,జిందాల్, పోస్కా,వేదాంత,విదేశీ కార్పొరేట్ కంపెనీలు , గుత్తా పెట్టుబడి దర్లలకు అడవులను అప్పా చెప్పడానికే ఈ భయంకర బూటకపు ఎన్కౌంటర్ లకు బీజేపీ ప్రభుత్వం సొంత ప్రజల మధ్య యుద్ధని ప్రకటించిందని దుయ్యబట్టారు. ,అడవిలోని ఆదివాసీలను కంది శికులుగా పోలీసు క్యాంపులో బాడీలుగా ,బానిసలుగా చేసుకున్నారని ఆరోపించారు.వెంటనే అడు వు లో ఉన్న కేంద్ర,రాష్ట్ర,
సాయుధ బలగాలను వెనక్కి పంపాలని,అక్కడ శాంతిని నెలకొల్పాలని,బూటకపు ఎన్కౌటర్ న్ నిలిపి వేయాలని,మావోయిస్టు లతో ప్రభుత్వం చర్చలు జరుపాలని ప్రబాకర్ డిమాండ్ చేసారు.లేని పక్షంలో తీవ్రమైన ప్రజా ప్రతి ఘటన ఈ దళారి,దోపిడీ, పాలక పార్టీలు వారి ఏజెంట్లు,కార్పొరేట్ కంపెనీలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సిపిఐ(యం ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీకార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ హెచ్చరించారు.

# కిడ్నీ రాళ్ల పీడితునికి వెస్సో చేయూత




విజయనగరం ఏప్రిల్ 17 : విజయనగరం మన్యం జిల్లా పార్వతీపురం నివాసి పట్నాన శ్రీనివాస రావు(35) వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్. ఆయనకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పది సంవత్సరాల క్రితం ఎలక్ట్రికల్ పని చేస్తుండగా పొరపాటున హైటెన్షన్ వైర్ల తాకిడికి గురై శరీరంలో సగ భాగం కాలిపోయింది. అయినప్పటికీ బ్రతుకు తెరువు కోసం ఇప్పటికీ ఎలక్ట్రికల్ వృత్తినే కొనసాగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కిడ్నీలో మల్టిపుల్ స్టోన్స్ తో విపరీతమైన నడుము నొప్పితో బాధ పడుతున్నారు. ఒకటికంటే ఎక్కువగా ఉన్న రాళ్ళను లేజర్ సర్జరీ ద్వారా మాత్రమే తొలగించటానికి వీలవుతుందని వారి వైద్యుల సలహా ఇచ్చారు. ఆరోగ్యశ్రీ లో వెసులుబాటు లేని ఈ చికిత్స కొరకు ఆర్థిక సహాయం చేయమని శ్రీనివాస రావు వెస్సో ను ఆశ్రయించారు.వెస్సో గౌరవ దాతల సహకారంతో శ్రీనివాస రావుకు రూ. 44,500/- అందచేసింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు విశ్వకర్మ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న శ్రీనివాసరావు కు వైద్య ఖర్చుల నిమిత్తం సమయానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# పారదర్శకంగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ...

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
**ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ...**
**పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...**
**నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**నామినేషన్ స్వీకరణ తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) లోక్ సభ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలన్నారు పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని ఎక్కడ కూడా అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు నామినేషన్ స్వీకరణ స్క్రూటినీ ఉపసంహరణ పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలన్నారు నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలన్నారు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ ఫోటోగ్రఫీ జరగాలని రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని నామినేషన్ల స్వీకరణపై ప్రతిరోజు నివేదిక లను సమర్పించాలని ప్రతి రోజూ దాఖలైన నామినేషన్ అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఐడీవోసీ లో ఏర్పాటుచేసిన జిల్లా మానిటరింగ్ సెల్ ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అదనపు కలెక్టర్లతో కలిసి సందర్శించారు ఈవీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు దివాకర పి రాంబాబు ఆర్డీవోలు పి మధుసూదన్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కంటికి రాయిదెబ్బ తగిలితే రాయి చూపరంటూ జగన్ పై ఆది నారాయణ రెడ్డి ఫైర్



కడప ఏప్రిల్ 17 : ఏపీ అసెంబ్లీ ఎన్నికలు 2024 లోక్‌సభ ఎన్నికలు-2024 సమీపిస్తుండడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ఉద్ధృతమయ్యింది. పార్టీలకు అతీతంగా సీట్లు పొందిన అభ్యర్థులు అందరూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి, జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది నారాయణ రెడ్డి సీఎం జగన్ మోహన్ రెడ్డి దంపతులపై సంచలన వాఖ్యలు చేశారు.కంటికి రాయిదెబ్బ తగిలితే రాయి చూపరంటూ జగన్ విమర్శలు గుప్పించారు. సీఎం జగన్, ఆయన సతీమణి భారతీలకు వైఎస్ వివేకా హత్యకు సంబంధించిన అన్నివిషయాలు ముందే తెలుసునని అన్నారు. సీబీఐ వద్ద అన్ని రికార్డులు వున్నాయని, అప్పట్లో ప్రతిరోజూ తనను ఇబ్బందులు పెట్టారని ఆది నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. " వివేకా కేసులో నాకు సంబంధించి ఒక్క పాయింట్ ఉన్నా.. నా పాత్ర ఉన్నా నన్ను బహిరంగంగా ఉరి తీయండి" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆఖరికి కోడికత్తి కేసు కూడా తన మీద పెట్టాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పల్లెలో ఏయే సహజ వన రులున్నాయో తెలుసుకోవడానికి ఎమ్మెల్యే సుధీర్ గ్రామాల్లో తిరుగుచున్నాడని మండిపడ్డారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేదని, ఎమ్మెల్యే సుధీర్ చిత్తుచిత్తుగా ఓడిపోతారని ధ్వజమెత్తారు. "ఎమ్మెల్యే కన్నా మా ఊరిలో దొంగ కోళ్లు పట్టుకునే బీమన్న మేలు.." వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో... అతిగా మాట్లాడితే చెప్పు తెగుతుంది" తీవ్ర హెచ్చరిక చేశారు.

# కనుమరుగు అవుతున్న కట్టడాలు...తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు...

రక్షణపై శ్రద్ధ లేని ప్రభుత్వాలుఅంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించబడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరివ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సేనియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను

# మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవం దెబ్బతిస్తే సహించేది లేదు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 17( వుదయం ప్రతినిధి )మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి అన్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కర్రెప్ప అన్నారు.బుధవారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూనారాయణపేట జిల్లాలో మొన్న జరిగిన కాంగ్రెస్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉద్యమం మీదా మాదిగ న్యాయకత్వం మీద చేసిన వాక్యాను తీవ్రంగా ఖండించారు.రాజకీయంగా మాదిగల యొక్క అస్తిత్వం,లేకుండా చేయాలని కుట్రపూరితంగా మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వటం లేదని వెగ్తుగా .మాట్లదారని అన్నారు. మాదిగల అండదంలతో నేను ఈ స్థాయికి వచ్చానని నేను పుట్టిన రెడ్డి కులం నాకు సపోర్ట్ చేయలేదని మాదిగల వల్లే ఈ స్థాయికి వచ్చినని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మదిగలపై ఈ విధమైన కక్ష సాధింపు చేస్తున్నాడనీ ప్రశ్నించారు..సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కచ్చితంగా భవిష్యత్తులో మాదిగలకు సముచిత స్థానం ఉందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని.భవిష్యత్ లో న్యాయం అంటే ప్రస్తుతం న్యాయం జరగలేదనీ గుర్తించాలని అన్నారు.ఆయన మాటల్లోనే అర్థం అవుతుందన్నారు.అంతే కాకుండా మాదిగలకు చిన్న చితక నామినేటెడ్ పదవులలో అవకాశం ఇచ్చి అవే పెద్ద పదవులు అని మాదిగలను మరోసారి కించపరిచే విధంగా మాట్లాడిన తీరును వేము వ్యతిరేకిస్తున్నామన్నారు.మాదిగ న్యాయకత్వం మీద ఆ ఉచిత వాక్యాలు చేస్తే మీమల్ని రాజకీయ సమాధి చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యమంలో ఎమ్మార్పీఎస్నారాయణపేట టౌన్ అధ్యక్షుడుఆనంద్ మాదిగ.అధికార ప్రతినిధి వెంకటేష్ మాదిగ,కార్యవర్గ సభ్యులు తిరుపతి మాదిగ,కృష్ణ మాదిగ,మహేష్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.